# పరివర్తన

మారేమండ రామారావు
వి. వి. సూర్యనారాయణ,

'ఏమిట్రా, అబ్బాయీ, యీ ఉత్తరం?' అన్నాడు, రామనాధం పరీక్ష హాల్లోంచి అప్పుడే వచ్చిన కొడుకుని చూసి.

'ఏం ఉత్తరం నాన్నా! మీరొచ్చి ఎంత సేపయింది?'

'అంతా ఓగంటవుతుందనే. పరీక్షరాస్తున్నావు కదా అని యిక్కడే కూర్చున్నాను.' అన్నాడు, రామనాధం జేబులోంచి ఉత్తరంతీసి కొడుకుముందికి విసిరేస్తూ.

ఆ ఉత్తరం మూడురోజుల క్రితం తండ్రికి వ్రాసేడు, అనంతం. 'అవును, ఇందులో నేనేం పొరపాటు మాట వ్రాసేను?' అన్నట్లు చూశాడు తండ్రివైపు.

'ఆయిన వాళ్ళతో సంబంధాన్ని నువ్విలా త్రోసిపెయ్యటం మేమీ బాగులేదురా. చిన్నప్పటి నుండీ చేసుకుందామనుకుంటున్న పిల్ల పైగా నీ మేనమామ కూతురు. దానిలో యేంలోటుందని వద్దంటున్నావు? కన్నవంకరా కాలువంకరా. విషయం లాంటి సంబంధాన్ని నువ్వు నిరాకరించడానికి నాకేమీ కారణం కనిపించడంలేదు. దాన్ని మానితే అంతకన్న అందమైన పిల్లని చేసుకోగలనను కొనకనా'

'అదికాదు నాన్నా! మామయ్య కూతురు అందమైందికాదని నేననటం లేదు. ఆయినదాన్ని పెళ్ళిచేసుకోవడం నాకెందుకిష్టం లేదని అడిగితే, దానికి కారణాలు కూడా నేనేమీ చెప్పలేను [illegible] పెళ్ళి [illegible], [illegible]తం [illegible]తాన్ని బాధపెట్టి నేను సుఖం పడడం మంచి పనిగా కనబడలేదు. ఆ వివాహం కాకుండా అపు చేస్తే చాలా సంతోషిస్తా.'

ఇంతవరకూ మౌనంగా వింటూ కూర్చున్న రామనాధం హితబోధకు మళ్లా ఉపక్రమించేడు, 'నీకు చదువుతున్న కొద్దీ మతిపోతుందిరా అబ్బాయ్! పెద్దవాళ్ళం మేమంతా ఉన్నాంకదా, నీకెంచి చెడ్డలు మాకుతెలియవూ? కాంతమ్మని పెళ్ళి చేసుకోనని నువ్వు వ్రాసిన దగ్గర్నుంచీ, మీఅమ్మ అన్నం, నీళ్ళూ ముట్టడం మానేసింది. చిన్నప్పట్నుంచీ నిన్నుపెంచి పెద్ద చదువులు చెప్పించి నందుకిదేనట్రా నువ్వు మాకుచేసే ఉపకారం? మీమామయ్యకు అతని పిల్లని చేసుకుంటామని మాటలు యిచ్చి అంతాసిద్ధం చేసుకున్న తరవాత నువ్వు పెడమొహం పెడితే చేసుకున్న ప్రయత్నమంతా వృధా అయిపోదూ? పీటల మీదికొచ్చిన పెళ్ళి తిరగ్గొడితే ఊరంతా మన్ని వేలెత్తి చూపిస్తుంది ఏమో నీసంగతి నాకేమీ నచ్చలేదు పెళ్ళిమూర్తం పెట్టుకున్న ముహూర్తానికి జరిగి తీరవలసిందే! అందరికీ శుభలేఖలు కూడా పంపించేశాము, అప్పుడే, నీకు శుక్రవారం పరీక్షలైపోతాయి కాబోలు శనివారం బయలుదేరి యింటికి వచ్చెసెయ్యి. నాకింకా తలమునిగినన్ని పన్లున్నాయ్. నేను వెళ్తున్నా..' అని సంచి చేత్తో పుచ్చుకుని రైల్వేస్టేషను వైపుకు బయలు దేరాడు రామనాధం.

తండ్రివెళ్ళిన వైపు శూన్యంలోకి చూస్తూ ఎంతవరకూ నిల్చున్నాడో కాని, మధ్యాహ్నం పరీక్షకు వేళయినట్లు సూచించే గంటకొట్టే సరికి అనంతం వంటిమీద స్పృతి కలిగింది. వెంటనే అక్కడనుండి బయలుదేరి పరీక్ష హాల్లోకి వెళ్ళిపోయాడు.

పరీక్షహాల్లో కూర్చున్నాడే కాని, అతని కలం ఆడడం లేదు. అతని మనస్సు గతాన్ని

విస్మరించుతుంటూంది. — తను చిన్నతనం నుండీ మేనమామ అయిన రమణయ్యగారింట్లోనే పెరిగాడు. తన మేనమామ పెద్దస్థితి పరుడు కాకపోయినా, తనకున్న నాలుగెకరాల భూమ్మీద వచ్చే సాలీనా ఆదాయంతోనూ, ప్లీడరీవృత్తిమీద వచ్చే ప్రాక్టీసుతోనూ గౌరవంగా కాలం గడుపుతున్నాడు. ముఖ్యంగా తన అమ్మమ్మ తనంటే ఎంతో అపేక్షగా చూసేది. దానికికారణం తనది మాతామహుడి పేరు కావడమేనేమో! తన మేనమామ కూడా తనను చిన్నప్పుడు గారాబంగానూ పెద్దయాక మర్యాదగానూ చూసేవాడంటే దానికి తగిన కారణం లేకపోలేదు. కాంతాన్ని తనకిచ్చి వివాహం చేద్దామనే ఆయన ఉద్దేశ్యం. ఏమయితేనేం, తనచిన్నమంతా మేనమామల యింట్లోనే గడచి పోయిందని చెప్పాలి.

తనను హైస్కూల్లో చేర్పించ వలసివచ్చినప్పుడు తనతండ్రి రమణయ్య పేర ఉత్తరం వ్రాసేడు, 'అనంతాన్ని హైస్కూల్లో చేర్పించాలి గనుక వాణ్ణి వెంటనే పంపివేయ వలసింది' అని. కాని తన అమ్మమ్మయిన సుందరమ్మగారికి మాత్రం తనా వూరినుండి వెళ్ళిపోవడం ఏమాత్రం యిష్టంలేదు. అందుచేతనే ఆవిడ కొడుకుతో చెప్పి అల్లుడు రామనాథం పేర అనంతం తనదగ్గరే ఉండిచదువు కొంటాడనీ ఆ వూళ్ళోకూడా హైస్కూలు ఉందనీ జవాబు వ్రాయించింది. ఎక్కడైతే నేమిటి, చదువుకోవడం కదా ముఖ్యం అని రామనాథం కూడా అంగీకారాన్ని వెలిబుచ్చాడు. భార్య పుట్టింటికి వెళ్ళేటప్పుడు, ఆమెచేత రెండువేల రూపాయలు కూడా పంపించేడు కొడుకు చదువుకి ఖర్చు పెట్టించమని.

ఇంతకీ, తన మేనమామల యింట్లోనే ఉండి చదువుకోవడం వల్ల తనకూ కాంతానికీ కొంత సన్నిహిత తత్వం ఏర్పడి ఉంటుందనే విషయాన్ని ఆధారంగా చేసుకుని తనుకాంతాన్నే వివాహం చేసుకోవాలని రామనాథం నిర్బంధం చెయ్యడం ఏమీ సబబుగాలేదు. వాళ్ళింట్లో ఉండి చదువుకున్నందుకు ముట్టచెప్పవలసిన ప్రతిఫలానికి గాను వాళ్ళపిల్లను పెళ్ళిచేసుకో వలసి వుంటుందని ముందు తెలిసిఉంటే, తను ఏనాడో అక్కడ చదువుకోడం మానేసి ఉండును. పోనీ, తన మామ తనకు కావలసిన ధనసహాయం చేశాడా అంటే అదీలేదు. తనతండ్రే తనచదువుకు పూర్తిగా ఖర్చు పెట్టేడు, తను మేనమామ దగ్గరే చదువుకుంటూన్నా. అటువంటప్పుడు ఏమిచూసుకుని తనతండ్రి కాంతాన్ని పెళ్ళిచేసుకోమని తనను కోరుతున్నాడు? తనకు వివాహం నిశ్చయం చేసినట్లైనా, తనస్నేహితుడూ, చిన్నప్పుడు తనతో చదువుకున్నవాడూ అయిన నరసింహమూర్తి చెప్పేనే తెలిసింది. ఆవిషయాన్ని గురించి తనకు చూచాయగానైనా తెలియచేయలేదు, తనతండ్రి.

అభ్యుదయ భావాలు కలిగిన తనతండ్రి యీనాడు తనకు బలవంతపు పెళ్ళి చెయ్యడానికెందుకు సంకల్పించుకున్నాడు? లేక, ఆయన అభ్యుదయ పంధా మాటల్లోనే కాని చేతల్లో కనిపించేది కాదూ? తనను పెంచి, పెద్దచేసింది తనజీవిత సౌఖ్యాన్ని బలిగొనడానికేనా? మనసులు కలవని మనువుల వల్ల వచ్చే అనర్థాలు ఆయనకు తెలియవనుకోడం పొరపాటు. లేక, ఇదంతా తనతల్లి ప్రోద్బలం వల్ల జరుగుతూందేమో! తనకొడుకు తన అన్నకూతుర్ని వివాహం చేసుకోవాలనే కోరిక ఉండడం ఆవిడకు సహజమే. కాని తన మాటే? ప్రపంచం తల్లక్రిందులైనా, తనకిష్టంలేని వివాహాన్ని చేసుకోనని తనతండ్రి వచ్చినప్పుడే ఆయనతో చెప్పి ఉండవలసింది. కాని తను తండ్రితో నిక్కచ్చిగా మాట్లాడగల మనోబలం లేనివాడు కావడంచేత అంతకంటె కచ్చితంగా చెప్పలేకపోయాడు. ఇంటికి వెళ్ళగానేనైనా తన ఉద్దేశాన్ని తండ్రితో సూటిగా చెప్పి అపుచేయించమని కోరాలి. — ఈవిధమైన ఆలోచనల్తో అనంతం మనసు కల్లోలితమై పోయింది. అతడు పరధ్యాహ్నంగా ఏమీవ్రాయకుండా కలం చేత్తోనే

పట్టుకొని కూర్చోడం చూసిన వాచరు రెండు మూడుసార్లు హెచ్చరించేడు. హెచ్చరించి వెళ్ళాక అనంతం జాగ్రదవస్థలోకి వచ్చినాడు. దాని కుపక్రమించేవాడు కాని అతని మనస్సు వికలమై పోయేది. చివరకు పరీక్షకు నిర్దేశింప బడిన పరిమితికాలం పూర్తయేసరికి అతనికి ఒంటి మీదపూర్తిగా తెలివొచ్చింది. అప్పటికింక చేసేదేమీలేక తెల్లకాగితంమీద మాత్రమే నెంబరువేసి హాలు విడిచి గాల్లోకి వచ్చాడు.

తెల్లవారితే వివాహమనగా రమణయ్యగారిల్లు బంధువులతో కిటకిటలాడుతూంది. అనంతం ఒక్కడూ ఒక గదిలో ఆలోచిస్తూ ఒంటరిగా పడుకున్నాడు. మనస్సు పరిపరి విధాల పోతూంది. "ఇష్టంలేని పెళ్ళిచేసుకుని జీవితాంతం అనుభవించేకన్న ఈ మూడుముళ్లూ వెయ్యకుండానే ఎక్కడికైనా పారిపో. పెద్దవాళ్ళ మూర్ఖత్వానికి ముక్కుపచ్చలారని ఆఅమ్మాయి దాని జీవితాన్ని కూడా నాశనం చెయ్యకుపోకు" అని ఆత్మ హెచ్చరిస్తూంది.

"నిన్ను చిన్నప్పటినుండీ పెంచి పెద్దచేశారు, చదువు సంధ్యలు చెప్పించారు నీ తల్లిదండ్రులు వాళ్ళిద్దరి జీవితాలు నీమీదే ఆధారపడి ఉన్నాయి. నీతరువాత ఇంకా పెళ్ళిళ్లు కావలసిన తమ్ముళ్లూ చెల్లెళ్ళూ ఉన్నారు. నీ తల్లిదండ్రులకు నీమీద ఆమాత్రం హక్కులేదూ? మూర్ఖుడా! వాళ్లందర్ని వదలిపెట్టి పారిపోదా మనుకుంటున్నావా? వాళ్లు నీకు చేసిన ఉపకారాలన్నీ ఇంత సులువుగా మరచిపోతావా? కృతఘ్నుడా!" అని ఒక అంతర్వాణి నిందిస్తూంది మరోవైపునుండి.

"చదువుసంధ్యలు చెప్పించినందుకు నీ జీవిత సౌఖ్యాన్ని బలికోరుతూ ఉంటే చూస్తూ ఊరుకుంటావా? ఇప్పుడు తెగించకపోతే దీని ఫలితంగా ఎంతకాలం నువ్వు మదనపడవలసి వస్తుందో ఊహించుకోలేవా? లే వెంటనే బయలుదేరు. రైలుకు వేళవుతూంది. ఇష్టంలేని పెళ్లిచేసుకొని జీవితమంతా బాధపడకు. బయలుదేరు. ఆలస్యంచెయ్యకు" మళ్లీ ఆత్మ హెచ్చరించింది.

పెనుగులాడుతున్న రెండు విరుద్ధ భావాల మధ్య అతని మనస్సు కమలిపోయింది. ఇల్లు వదలి వెళ్లిపోదామనే చివరకు నిశ్చయించుకున్నాడు. ఆ చీకట్లో తలుపులు దగ్గరవేసి రైలు స్టేషనువైపు బయలుదేరాడు. గమ్యస్థానం నిర్ణయించుకోకుండానే. రైలు రావడానికింకా కొంచెం వేళ మిగిలివుండడంవల్ల అక్కడ బెంచీ మీదా సాగిలబడ్డాడు. ఆలోచిస్తూ. అతని మస్తిష్కంలో నూరుమూల మళ్లీ సంగ్రామం ప్రారంభమయింది

"పెళ్ళికంతా సిద్ధం చేసినతర్వాత నువ్విలా పారిపోతే బంధువులందరిలోనూ నీ తల్లిదండ్రుల కెంత అవమానం. పిరికివాడిలా పారిపోయి ఏవిధంగా జీవిద్దా మనుకుంటున్నావు? లే. ఇంటికి బయలుదేరు. నీతల్లిదండ్రుల సంతోషంలో ఆనందాన్ని చూరగొనడానికి ప్రయత్నించు! లే." అని మళ్లీ అంతర్వాణి హెచ్చరించింది

అనంతం లేచి యింటికివెళ్లి ఎవరికీ తెలియకుండా తనగదిలో మామూలుగా పడుకున్నాడు. ఎప్పుడు నిద్ర పట్టిందో కాని తెల్లవారుజామున మంగళ వాద్యాలలోనుండి వినబడే మేలుకొలుపు లతనికి తెలివిని తెప్పించాయి. ముహూర్తానికి అనంతం చేతులు కొంతింమళ్లో మూడు ముళ్ళు వేశాడు. శాంతిగా ధర్మశాస్త్ర ప్రకారం తగినట్లుగా పెళ్ళివి గటబంధం ఏర్పడి ఇద్దరి మధ్యా ఎవరికీ ఎదే బలియమ్మింది.

అనంతం పరీక్షలో తప్పిన వార్తను మోసుకొచ్చిన ఉయ్యాల్లోనే పుట్టింటినుండి అత్తింటికి వచ్చిన కాంతకూడ దిగింది. కొత్తకోడలొచ్చిం దన్న సంతోషం కొడుకు పరీక్ష పోయిం దన్న విచారం పెద్దవాళ్ళలో మిళితమై ఏ రసానికీ ప్రాధాన్యం యివ్వకుండా చేసింది, అనంతం తల్లి దండ్రుల్ని.

ఆనంతం తను పరీక్ష పాసవుతాడని ఎప్పుడూ అనుకోలేదు, ఏనాడైతే తన తండ్రి పరీక్ష హాలు దగ్గరికివచ్చి తన హృదయంలో మానని గాయం చేసి వెళ్ళాడో ఆనాడే అనంతం తెలుసుకున్నాడు. తన పరీక్ష చెట్టెక్కుతుందని. తను అనుకున్నట్లుగానే జరిగింది. అతనికైతే మళ్ళా పరీక్షకి కట్టి బి. ఏ. పూర్తి చేద్దామని ఉంది. కాని రామనాధం మాత్రం కొడుకుని ఉద్యోగంలో ప్రవేశపెట్టే ప్రయత్నంలో ఉన్నాడు. "వీడికి పెళ్ళయింది. ఇంక చదువెక్కడ వంట పడుతుంది" అని రామనాధం యిద్దరి ముగ్గురితో అంటూండటం కూడా అనంతం స్పష్టంగా విన్నాడు. కొడుకు పరీక్ష తప్పడం చదువులోనూ, తెలివి తేటల్లోనూ లోపంవల్ల కాదనీ, దానికి కారణం తనేననీ తెలియలేక పోయాడు రామనాధం. తండ్రి అసలు విషయాన్ని గ్రహించలేకపోయా డన్న విషయం అనంతానికి తెలుసు అయితేనేం? తను వెళ్ళి పరిస్థితుల్ని తండ్రికి సుస్పష్టంగా విశద పర్చలేనివిటేల అయిపోయాడు ఆ బేలతనమే ఆతని జీవితాన్ని ఒకవైపునుండి కొరుక్కు తింటూంది

స్వంత భావాలకూ, ఉద్దేశాలకూ ప్రాధాన్యం ఇవ్వలేక తండ్రి చేతుల్లో కీలుబొమ్మలా తయారయేడు, అనంతం. తత్ఫలితంగా చదువు పూర్తి చేసుకోలేక గుమాస్తా ఉద్యోగంలో ప్రవేశించవలసి వచ్చింది, నిజానికి అనంతునికి గుమాస్తాగా బ్రతకాలనిలేదు కాకిఅయి కలకాలం బ్రతికేకంటె హంసయి అర్నెల్లు బ్రతకాలని అతని ఆశయం. కాని అతని ఆశయ సిద్ధికి అతని మనోదౌర్బల్యం అడుగడుక్కీ అడ్డు తగుల్తూంది.

భార్య కాపరానికొచ్చిన కొద్ది రోజులకే అనంతం ఉద్యోగం స్వీకరించడానికి బస్తీకి ప్రయాణం కట్టేడు. చెప్పుకోవలసిన విషయమేమిటంటే తనతో భార్యనుకూడా తీసుకెళ్ళకుండా తనొక్కడే వెళ్ళాడు.

బస్తీలో యిల్లు కుదుర్చుకుని స్థిరపడ్డ తర్వాత తనను తీసుకెళ్తాడని కాంతం ఎదురు చూస్తూంది. అనంతం తల్లిదండ్రులు కూడా అదే ఉద్దేశంతో వున్నారు. కాని అనంతం మాత్రం వుద్యోగంలో ప్రవేశించి మూడునెల్లు దాటినా భార్యను తీసికెళ్ళ లేదు. ఇంటికి వుత్తరంకూడా వ్రాయలేదు. తనమాటను తిరస్కరించి తనకు సమ్మతిలేని పిల్లను తీసికొనివచ్చి పెళ్ళిచేసి జీవితంలో తనూహించుకున్న సౌఖ్యాలను కఠిన హస్తాలతో చెరిపివేసిన తల్లిదండ్రులకూ తన క్షేమంలేదని తెలిసి కూడా తననే వివాహం చేసుకుంటానని పట్టుపట్టి నెగ్గించుకున్న కాంతానికీ కూడా అదే సరియైన శిక్షని అతని అభిప్రాయం, భార్యను ఏలుకోకుండా వున్నప్పుడు వాళ్ళంతా తమ తప్పుల్ని తెలుసుకుని పశ్చాత్తాపపడితే అతని మనస్సుకు శాంతి చిక్కుతుంది. ఈ వుద్దేశ్యంతోనే అనంతం తన్ని మధ్యపెట్టి పెళ్ళిచేసిన వాళ్ళందరితోనూ సాధ్యమయినంతమట్టుకు బాంధవ్యం తెగ్గొట్టుకుంటున్నాడు.

నగరంలో భోజనం [illegible] నిద్ర అన్నట్లు హోటల్లో భోజనం రూములో పడక — రోజులు సాఫీగానే గడిచిపోతూండగా అనంతానికి కొన్నాళ్ళ వరకూ, కాని మానవుడై పుట్టిం తరువాత ఆరోగ్యం చెడడం, దానికి మందులూ మాకులూ వేస్తూండడం తప్పనిసరి అటువంటి సమయాల్లో యింట్లో ఆడదిక్కుండడం ఎంతో అవసరం, ఇన్నాళ్లూ లేకపోయినా అనంతానికిప్పుడా అవసరం కలిగిందని చెప్పాలి, జ్వరం తగిలిన నాలుగైదు రోజుల వరకూ అంతెక్కువగా అవస్థ పడలేదు కాని, జ్వరం నిలవ వేసి, నీరసం ప్రబలేసరికి "ఎవరైనా సహాయం వుంటే బాగుండును" అనిపించింది అనంతానికి. మొదటి నాలుగురోజుల్లోనూ తనపనులు తనే చేసుకు పోతూన్నా తరువాత రోజుల్లో మాత్రం మరొక మనిషి చెయ్యి ఆసరా కలుగు తేనేకాని పక్కనుంచి లేవలేని పరిస్థితి కలిగింది, మరి నాలుగురోజుల పాటు యిరుగు

పొరుగు వాళ్ళను బ్రతిమాలి తన కవసరమైన కార్యాలు చేయించుకున్నాడు. ఒకరోజూ రెండు రోజులూ అయితే పొరుగిళ్ళవాళ్లు అసరాయిస్తారు గాని ప్రతిరోజూ అనంతం దగ్గర కూర్చుండుకు వాళ్ళకు మాత్రం తీరిక వుండొద్దూ? వాళ్లుకూడా ఏవో సాకులు చెప్పి తప్పించుకున్నారు. ఇప్పుడు అనంతానికి తల్లిదండ్రుల వద్దనుండి కాని, భార్య వద్దనుండి కాని సహాయం తప్పని సరిగా కావలసివచ్చింది. కాని యింతవరకూ వాళ్ళని దూరదూరంగా వుంచుతూ యిప్పుడు వాళ్ళనే అర్థించడం అతనికి చిన్నతనంగా తోచింది. పైగావాళ్ళ వల్ల తను పొందిన అపకారాన్ని గాని అన్యాయాన్ని గాని అతనింకా మరిచిపోలేదు. అందుకే ఎంతబాధ పడ్డా బంధువర్గం నుంచి అతను సహాయాన్ని అర్థించలేదు.

ఇంతకూ చెప్పవలసిందీ, ఆశ్చర్యమైన విషయమూ ఏమిటంటే కాంతం ఒంటరిగా ప్రయాణమై ఓనాడు అనంతం వుండే బసకు వచ్చేసింది. కాంతం వచ్చే సరికి అనంతం మైమరచి నిద్రపోతున్నాడు. మనిషి చిక్కిపోయి నగమయాడు. అతన్ని యీపరిస్థితిలో చూస్తుంటే కాంతానికి భయం వేస్తూంది. పదిరోజుల నుండి మంచం పట్టినా అనంతం తనకూడా తెలియ పర్చనందుకామె చాలా ఖేదపడింది. అతనికి సరియైన సేవచేసే వాళ్లుంటే యీపాటికే జ్వరం నయమయే దేమో! కాంతం అతని కాళ్ళ వైపు కూర్చుని, పాదా లొత్తుతూ అతనెప్పుడు లేస్తాడా, తను తెగించి అక్కడకు వచ్చినందుకు ఏమంటాడో అని భయపడుతూ నిరీక్షిస్తూంది, అతను లేవడం కోసం. అనంతానికి తెలివొచ్చే సరికి కొద్దికొద్దిగా చీకటి పడుతూంది. సన్నని దీపపు వెలుగులో ఎదురుగా కూర్చున్న కాంతాన్ని చూసి ఆశ్చర్య పోయాడు. తనామెనెంత ఏవగించుకున్నా తనపై ఆమె చూపే శ్రద్ధ అతని అహం



ఆర్థర్ మిల్లర్. అమెరికాలో ప్రఖ్యాతరచయిత. ఈయన రచించిన 'డెత్ ఆఫ్ ది సేల్సుమన్' అనే నాటిక న్యూయార్కు సిటీలో 1949 ఫిబ్రవరి నుంచి ఇంకా ప్రదర్శించ బడుతూనే ఉంది.

---

భావాన్ని చాలా వరకూ సడలించి వేసింది. అనంతం యింతవరకూ భార్యకేమీ ప్రాముఖ్యత నిచ్చి ప్రేమించక పోయినా, తనంత తనై వచ్చి అతని కష్టాలలో భాగం పంచుకొందుకు వచ్చుకొన్న భారత స్త్రీయొక్క సరళ హృదయం అప్పుడతని కర్థమైంది — అతన్ని ఆకర్షించి అతని మనసులో అనురాగ బీజాల్ని మొలక లెత్తించింది. భార్యమనసును యిన్నాళ్ళ వరకూ అర్థం చేసుకోలేక కష్టపెట్టి నందుకు యిప్పుడు పశ్చాత్తప్తుడయాడు. మెల్లగాలేచి మంచంమీదకూర్చుని, భార్య రెండుచేతులూ పట్టుకుని, 'క్షమించు కాంతం! ఇన్నాళ్ళూ నీమనస్సుని క్షోభ పెట్టినందుకు క్షమించవూ?' అన్నాడు, ఆమె ముఖం లోకిచూస్తూ.

ఆరమోడ్పు కన్నులతో నేలచూపులు చూస్తూ 'ధన్యురాల్ని' అని అనకుండా వుండలేకపోయింది కాంతం. అనంద పరవశత్వంలో ఆమెకళ్ళు చెమ్మగిల్లాయి.